పిల్లల కొరకు బైబిలు

బహుమతులు



# యేసుకు భయంకరమైన శోధనకాలం

వ్రాసిన వారు: Edward Hughes

వివరించిన వారు: Byron Unger; Lazarus

దత్తత చేసుకున్న వారు: M. Maillot; Sarah S.

అనువాదము చేసినవారు: Paul Prabhakar P.

సమర్పించు వారు: Bible for Children
www.M1914.org

©2014 Bible for Children, Inc.
అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించుటకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.

యేసు బాప్తీస్మం
పొందినప్పుడు దేవుడు
ఇలా మాట్లాడాడు. “ఈయన
నాప్రియ కుమారుడు,
ఈయనయందు (యేసు)
నేను ఆనందించుచున్నాను.”
పరిశుద్ధాత్మ శరీరాకారముతో
పావురమువలె యేసుమీదికి
దిగివచ్చాడు.





అప్పుడు యేసు సాతాను చేత శోధించబడుటకు పరిశుద్ధాత్మవలన అరణ్యమునకు కొనిపోబడ్డాడు. అక్కడ యేసు ఒంటరిగా ఉన్నాడు.

యేసు నలభై రోజులు ఉపవాసమున్నాడు.
ఏమియు తిననందున ఆయన బాగా
ఆకలిగొన్నాడు.



అడవి మృగములు కూడా ఆయనతో ఉన్నట్టు బైబిలు చెబుతోంది.



యేసును శోధించుటకు సాతాను వచ్చాడు. ఏదెను వనంలో వాడు హవ్వను ఆదామును శోధించి వారిని దేవునికి అవిధేయులుగా చేశాడు. ఇప్పుడు యేసును శోధించాలని చూస్తున్నాడు.





దేవుని కుమారుడైన యేసును
శోధించుటకు సాతాను
ప్రయత్నించగలిగాడు.

సాతాను యేసుతో ఇలా అన్నాడు. “నీవు దేవుని కుమారుడవైతే ఈ రాళ్ళను రొట్టెలుగా చేయి.” యేసు ఆకలితో ఉన్నాడని వాడికి తెలుసు. యేసు రాళ్ళను రొట్టెలుగాచేయగల సమర్ధుడనికూడా వాడికి తెలుసు. యేసు సాతానుకు లోబడుతాడా?



లేదు! యేసు సాతానుకు లోబడలేదు. సాతానుకు యేసు ఇలా సమాధానమిచ్చాడు. “మనుష్యుడు రొట్టెవలన మాత్రము కాదుగాని దేవుని నోటనుండి వచ్చు ప్రతి మాటవలనను జీవించును.”



అప్పుడు సాతాను యేసును పరిశుద్ధపట్టణమునకు ప్రజలు దేవుని ఆరాధించేచోటుకి తీసుకుపోయాడు. ఆతర్వాత సాతాను ఏంచేయబోతున్నాడు?



“సాతాను యేసుతో నీవు దేవుని కుమారుడవైతే క్రిందికి దుముకుము. ఆయన నిన్నుగూర్చి తనదూతలకాజ్ఞాపించును, నీ పాదమెప్పుడైనను రాతికి తగులకుండ వారు నిన్ను చేతులతో ఎత్తిపట్టుకొందురు” అని వ్రాయబడియున్నదని చెప్పెను.



లేదు! సాతానుకు యేసు ఇలా సమాధానమిచ్చాడు “ప్రభువైన నీ దేవుని శోధింపవలదు”.





సాతాను మరలా ప్రయత్నించాడు. యేసును ఎత్తయిన
కొండమీదికి తీసుకువెళ్ళాడు.

సాతాను భూరాజ్యముల మహిమను యేసుకు చూపించి “నీవు సాగిలపడి నాకు నమస్కారము చేసిన యెడల వీటినన్నిటిని నీకిచ్చెదను” అని అన్నాడు.



అందుకు యేసు “సాతానా పొమ్ము” అని ఆజ్ఞాపించాడు. “ప్రభువైన నీ దేవునికి మ్రొక్కి ఆయనను మాత్రము సేవింపవలెను” అని వ్రాయబడియున్నదని చెప్పెను.



సాతాను యేసును
విడిచిపోయాడు. అప్పుడు
ఒక ఆశ్చర్యకరమైన విషయం
జరిగింది. దేవదూతలు
వచ్చి యేసుకు
పరిచారము
చేశారు.



యేసుకు భయంకరమైన శోధనకాలం

ఈ కథను మనము బైబిలులో

మత్తయి 4, లూకా 4

అధ్యాయములలో చూడగలము

“నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగుకలుగును”
కీర్తనలు 119:130

# ముగింపు

ఈ బైబిల్ కథ మనలను సృష్టించిన అద్భుతమైన దేవుని గురించి తెలియజేస్తుంది. ఆయన ఎవరో తెలుసుకోవాలని దేవుడు నిన్ను కోరుకుంటున్నాడు. మనము చెడుపనులు జరిగించి పాపము చేశామని దేవునికి తెలుసు. పాపమునకు శిక్ష మరణము, కాని దేవుడు నిన్ను బహుగా ప్రేమించి నీ పాపశిక్షను భరించుటకు తన ప్రియకుమారుడైన యేసును సిలువపై మరణించుటకు పంపాడు. ఆ తరువాత యేసు మరణమును జయించి పరలోకమునకు వెళ్లాడు. నీవు యేసుని నమ్మి నీపాపములను క్షమించమని అడిగినయెడల ఆయన నిశ్చయముగా క్షమించి నీయందు నివసించును. నీవు ఆయనతో యుగయుగములు జీవించెదవు.

ఇది నిజమని నీవు నమ్మినట్లయితే దేవునికి ఈలాగు ప్రార్ధన చేయుము. ప్రియమైన దేవా, నీవు దేవుడవని నమ్ముచున్నాను. నా పాపములకొరకు యేసు మరణించి తిరిగిలేచెనని నమ్ముచున్నాను. దయతో నా పాపములను క్షమించి నా జీవితములోనికి వచ్చి యుగయుగములు మీతో ఉండుటకు నాకు నిత్యజీవమును ప్రసాదించుము. నీ బిడ్డగా జీవించుటకు మరియు నీకు లోబడుటకు నాకు సహాయము చేయుము. ఆమెన్!

ప్రతిదినము బైబిలు చదివి దేవునితో మాట్లాడుము.